బాలమిత్ర , సెప్టెంబరు – 1998, పుట : 56–57, జి. రాజ్యలక్ష్మి - హైదరాబాదు

## లేడీస్ స్పెషల్

### బంధువర్గంతో మసిలే విధానం

ఆడవాళ్ళకి పెళ్ళయిందంటే అటుతరపు నుంచీ, ఇటు తరపు నుంచి అనేక మంది బంధువర్గం ఏర్పడతారు. అయితే ఆలుమగలు ఇద్దరూ కూడా వచ్చిన బంధువర్గాన్ని అటువైపు వాళ్ళయినా, ఇటువైపు వాళ్ళయినా సమానంగా గౌరవించడం, ఆదరించడం లాంటివి సరిసమానంగా చేస్తే ఏ గొడవలూ, చిక్కులూ వారి మధ్య రావు. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే చిన్నచూపు ఇరుపక్షాల బంధువర్గాల్లో ఒకవైపుగానే చూపిస్తే మనస్పర్థలు, కొట్లాటలు ఇంట్లో తప్పవు. సహజంగా ఆడవాళ్ళలో ఈ అలవాటు పోవాలి. అత్తగారి వైపు వారు ఎరు వచ్చినా, మాట్లాడినా చులకనగా చూస్తారు. అదే పుట్టింటివారికి మల్లెల పరుపులు పరుస్తారు. ఈ తేడా మంచిది కాదు. అలాకాకఉండా మంచి హృదయంతో, మంచితనంతో, మంచి మనస్సుతో బంధువు అనే వారు ఎవరైనా, ఎటుతరపువారైనా దైవంతో సమానం కాబట్టి, ఆ దైవంగానే భావించి గౌరవించడం, మనకు తోచించి, వచ్చింది చేసి పెట్టి పంపించడం నేర్చుకోవాలి. కాబట్టి ఇల్లాలు మంచి మర్యాలకు తార్కాణంగా నిలబగలగాలి.

1. అతిథులుగా వచ్చిన బంధువర్గానికి ఆప్యాయత నుంచి ఇవ్వాలి. 2. వారికి ఆహారంగా ఏవి ఇష్టమో అవి చేసిపెట్టాలి. 3. అడిగి అడ5ంగి వడ్డించాలి. ఆరారగా కాఫీలందించాలి.  4. వారిని మాట్లడనివ్వాల్ల- కానీ, మనం స్తుతి కొట్టెయ్యకూడదు. సారు చెప్పేది పది మాటలు మనం వింటూ మన నుంచి ఒక్కమాటగా సమాధానం వారికి అందిస్తే వారు వచ్చినందుకు అన్ని విషయాలూ మాట్లడోకోగలిగాం ఉన్న పొందగలుగుతారు.

5. వాళ్ళముందే భర్తని విసుక్కోవటం, పిల్లలన్ని తిట్టడం, కొట్టడం, లాంటివి చేస్తే వాళ్ళు తాము రావడం ఇష్టంలేక ఆ ఇల్లాలు అలా ప్రవర్తిస్తుందేమో అన్న ఆలోచన వచ్చే ప్రమాదం వుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా బందువుల ఎదుట ప్రవర్తించాలి.

6. ఏ బహుమతులు, బట్టలు ఇచ్చినా ఇరువైపుల వాళ్ళకీ సమానంగా పెట్టాలి. లేదా మానెయ్యాలి. అంతేకాని, ఒకరిని ఒకలా ఒకరిని మరొకలా చూడటం మంచిదిగాదు.

ఈ విధంగా మంచి నడవడికతొ నేర్పుగా మసిలే ఇల్లాలు ఇరువైపులా మంచి పేరు తెచ్చుకోగలదు. అందువలన భర్తతో విరోదం పెట్టుకోకుండా సంసారాన్ని సుఖంగా సాగించండి.

# సౌందర్యలహరి

## 'హెన్నా తయారీ'

'హెన్నా అంటే ఏమిటో, ఎందుకో చాలా మందికి తెలిసి ఉండకపోవచ్చు' కొందరయితే పేరు మాత్రం వినివుండవచ్చు. అయితే దీని తయారీ వాడకం అవసరం తెలుసుకోవటం వలన కేశసంపదకు మార్గం తెలుసుకున్నట్లే. హెన్నా వాడకం వలన శిరోజాలు అందంగా నిగనిగలాడుతూ, పొడవుగా పెరుగుతాయి.

హెన్నాని సహజంగా బ్యూటీపార్లర్స్‌లో తయారుచేసి మనకి అప్లై చేస్తారు. లేదా రెడీమేడ్ హెన్నా ప్యాకెట్స్ అమ్ముతారు అవి తెచ్చుకుని అందులో కొద్దిగా పొడి తీసుకుని నిమ్మరసం, టీ డికాషన్, పగ్‌సొన, పెరుగు కలిపి ముందురోజు రాత్రి ఇనుప మూకుడులో నానబెట్టి తలకి పట్టించాలి. ఓ రెండు గంటల తర్వాత వేడినీళ్ళతో, షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా ప్రతీ వారం చేస్తే మంచిది. జుట్టు ఎదుగుదలేకాక, కుదుళ్లకి బలం చేకూరి గట్టిగా ఉండి జుట్టురాలదు. పైగా ఈ హెన్నా వలన తెల్లవెంట్రుకలు నల్లపడతాయి. అంతేకాకుండా నల్ల వెంట్రుకలు తెల్లబడకుండా నల్లగా నిగనిగలాడుతూ ఉంటాయి. ముఖ్యంగా తెల్ల వెంట్రుకల బాధ ఈ హెన్నా వలన నివారిస్తుంది. అయితే ఈ హెన్నాని మనమూ చేయవచ్చు.

గోరింటాకు బాగా ఎండబెట్టి పొడి చేయాలి. అందులో ఉసిరిక పొడి, మెంతిపొడి,. (మందార ఆకులు పొడి కూడా వేసుకోవచ్చు) కలిపి ఉంచుకోవాలి. హెన్నా అప్లై చేసుకోవాలనుకున్న ముందు రోజు రాత్రి ఈ మూడింంటిని కలిపి రెండు వంతులు గోరింటాకు పొడి ఒక్కొక్క వంతు ఉసిరి, మెండిపొడి వేసి, ఇనుప మూకుడులో టీ డికాషన్ కలుపుతూ తడుపుకోవాలి.

మర్నాడు ఉదయం నిమ్మరసం, ఎగ్‌సొన, పెరుగు కలిపి తలకి మునగారా పట్టించి ఓ రెండు గంటల అనంతరం తలస్నానం చెయ్యాలి. ఇలా వారం వారం శ్రద్ధగా చేస్తే, జుట్టుకి సంబంధించిన అన్ని సమస్యలూ పోయి మీకు ఆనందం, తృప్తి కలుగుతాయి. ఎందుకంటే ఆడదానికి అలంకరణ శిరోజాలు. అవి నిండుగా వుంటే ఆమె మెండుగా నవ్వగలదు.

ఈ హెన్నా మనం తయారుచేసుకుంటేనే లాభం! అన్నీ ఫ్రీగా వచ్చేవే. అదే మనం హెన్నా కొనాలంటే 200 గ్రాములే 50 రూపాయలు అవుతుంది. దాన్ని మనం చేసుకుంటే ఆ తృప్తి వేరు. ఒక వారం అప్లైకి 50 రూపాయలు పార్లర్‌కి ఇవ్వాలి. అదేమనం చేసుకుంటే 50 రూపాయలతో 8 వారాలు ఉపయోగించుకోవచ్చు.